COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేదీ : 16.10.2015
విజయవాడ

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : ప్రత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ...**

రాష్ట్రంలో ప్రత్తి పంటధర పడిపోయింది. మద్దతు ధర రూ.4,100లు గా ప్రకటిస్తే వ్యాపారులు కృష్ణా జిల్లాలో రూ.2,000 నుండి 3,000ల మధ్యనే కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభించకపోవడంతో దళారుల దోపిడీకి అంతే లేకుండా పోయింది. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా ఈ సంవత్సరం రైతులకు అందడంలేదు. పొగాకు, మిర్చి, ప్రత్తి లాంటి పంటలన్నింటిలోనూ రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయి. అందువల్ల వెంటనే సిసిఐ కేంద్రాలు ప్రారంభించి వాటిద్వారా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపియం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి